విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 29, మార్చి 2023

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం

- కలెక్టరేట్ కార్యాలయం వద్ద 2వ రోజు రిలే నిరాహార దీక్షలు
- ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర - నంద్యాల : పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద 2వ రోజు రిలే నిరాహార దీక్షలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ దీక్షల్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, సిపిఐ ఆళ్లగడ్డ మండల కార్యదర్శి కె భాస్కర్, ఆత్మకూర్ తాలూకా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, శివ బాలకృష్ణ, కాలంగిరాముడు,ప్రతాప్, ఎద్దు పెంట నాగప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, సిపిఐ నాయకులు ఖాదర్ బాషా, సింగం పుల్లయ్య, చిన్న ఆంజనేయులు, పెద్ద ఆంజనేయులు, మహిళా నాయకురాలు హసీనాబీ,నరసమ్మ లక్ష్మీదేవి, గుర్రమ్మ, రేణుక దీక్షలలో కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం, కేంద్ర జలవనరుల సంఘం చేత ఆమోదం తెలపబడి 1980లో శంకుస్థాపన చేయబడి, 2005లో ప్రారంభించబడి, 2014 రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ హోదా కల్పించబడిన పోలవరం ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై పూర్తికి నోచుకోకపోగా, సామర్థ్యం తగ్గించే కుట్ర జరుగుతోందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసి పోలవరాన్ని జాతికి అంకితం చేస్తానన్న జగన్ ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోలవరాన్ని మోడీకి తాకట్టు పెడుతోందని ఆరోపించారు. పోలవరం సామర్థ్యాన్ని 150 అడుగుల నుండి 90 అడుగులకు కుదించడం వల్ల ప్రాజెక్టు నీటి సామర్థ్యం తగ్గిపోయి బ్యారేజీగా మారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అందులో రాయలసీమ ఎక్కువగా నష్టపోతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానిమోడీ, సిఎం జగన్ సర్కార్ ఇరువురు కలిసి రాష్ట్రాన్ని నిలువునా మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్రిస్వామి, సిపిఐ నాయకులు మధు లింగయ్య, సిపిఐ జిల్లాసమితి సభ్యులు ఆర్.సామేలు ప్రసాదు, నాయకులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణం నందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జై కిసాన్ పార్క్ నందు

మంగళవారం గేటు రుసుము వసూళ్ల పోటీ టెండర్లు నిర్వహించారు. అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల ట్రాలీ ఆటో కార్మికులకు గేటు రుసుము వసూళ్లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి రఘురాంమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను చదివినటువంటి వారికి ఉద్యోగ అవకాశాలు రాక కొంతమంది గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి లేకా కుటుంబ పోషణ కోసం ట్రాలీ ఆటోలను నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారనారు. అలాంటి ట్రాలీ ఆటో కార్మికుల పైన గ్రామీణ ప్రాంతాల వారికి లోడింగ్ అన్లోడింగ్ సమయంలో 50 రూపాయల వసూలు చేస్తున్నారని ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వానికి ఆటో కార్మికులు గ్రీన్ టాక్స్ ఇన్సూరెన్స్ రోడ్డు పర్మెంటు తదితర టాక్సీలను వేలాది రూపాయలను చెల్లిస్తున్నారనారు. కావున గ్రామీణ ప్రాంతాల ఆటో కార్మికులకు 50 రూపాయలు వసూలు చేసే గేటును రోజువారీగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు వీరస్వామి హసన్ ఎల్లయ్య పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతును ఆదుకుంటాం

విశాలాంధ్ర - మిడుతూరు : అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన

ప్రతి రైతును ఆదుకుంటామని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని తలముడిపి,రోళ్లపాడు, అలగనూరు, జలకనూరు,మిడ్తూర్, చేరుకుచెర్ల, తదితర గ్రామాలలో వర్షానికి మొక్కజొన్న, మినుము,ఎండుమిర్చి, పంటలు మరియు బొప్పాయి అరటి తోటలకి కూడా నష్టము వాటిల్లింది. ఈ మండలం నందు దెబ్బతిన్న గ్రామాలలో నందికొట్కూరు శాసనసభ సభ్యులు తోగూరు ఆర్థర్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయశేకర్ , మండల వ్యవసాయ అధికారి ఎం.పీరు నాయక్ ,జిల్లా మరియు మండల ఉద్యాన వ్యవసాయ అధికార్లు అలాగే జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ వి.భరత్ కుమార్‌రెడ్డి అలాగే రైతులు గ్రామాల్లో ఉన్నటువంటి వ్యవసాయ సహాయకులు గ్రామాల్లో పర్యటించడం జరిగింది అలాగే ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర - పగిడ్యాల : ఏప్రిల్ లో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎన్.బి.కె మోక్షజ్ఞ సేవా సమితి అధ్యక్షులు బండారు శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి సుభాన్ ఆధ్వర్యంలో పరీక్ష పాడు పెన్ను పెన్సిల్ మాస్కులు తదితర వాటిని పంపిణీ చేశారు. నంద్యాల పార్లమెంట్ టీడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టిడిపి నాయకులు బండి జయరాజు సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.పాతశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, యోగేంద్ర బాబు ,స్వామినాథం పగిడ్యాల టిడిపి కన్వీనర్ వలుచాని మహేశ్వర్ రెడ్డి, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు, భాష గౌరవ అధ్యక్షులు రహిమాన్, సెక్రటరీ కిషోర్ , ట్రెజరీతిక్కయ్య , బాలయ్య ఫ్యాన్స్ త్యాగరాజు, నాగరాజు ,పగడం శేఖర్ ,మహేష్ ,రంజిత్ పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తు

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 6,7,8, ఇంటర్ తరగతులకు దరఖాస్తులు ఆన్‌లైన్ చేసుకోవాలని ప్రిన్సిపల్ వి. శ్యామల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 27వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు 6,7,8, ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న వారికి మాత్రమే సీట్లు ఉంటాయని,చేసుకోని వారికి సీట్లు ఖాళీగా ఉండవని తెలిపారు.

మిడుతూరులో వేసిన వేలం పాటలు

విశాలాంధ్ర - మిడుతూరు : మండల కేంద్రమైన మిడ్తూరు గ్రామ పంచాయతి పరిధిలో గల షాపింగ్ కాంప్లెక్స్ 14 షాపులకు వేలం పాట ద్వారా 3,63,613 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో ఆర్డీ ఫక్రుద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధీర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మమ్మ ,ఉప సర్పంచు తువ్వాలోకేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వా శివ రామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి సమతూకంతో పాలన సాగిస్తూ ఉన్నారని శాసనమండలి విప్ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని సుద్ధమల్ల, మాయలూరు, ఆర్. జంబులదిన్నె గ్రామాల్లో రూ.1.20 కోట్లతో నిర్మాణాలు చేపట్టిన గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించారు.గ్రామాల సర్పంచులు పల్లె మద్దిలేటిరెడ్డి, జనపాల సాయిరెడ్డి, హసానమ్మ, గురు ప్రసాద్ రెడ్డి, ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, జడ్పిటిసి కసాని పుణ్యలక్ష్మీదేవి, మండల అధ్యక్షురాలు బుడ్డ భాగ్యమ్మ, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, హరివరం సింగిల్ విండో అధ్యక్షులు పల్లె మహేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ షేక్షావలిరెడ్డి, నాయకులు ఆరికట్ల శివరామకృష్ణరెడ్డి, కూలూరు రామకృష్ణారెడ్డి,బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఎంపీడీవో ఉమామహేశ్వర రావు,పంచాయతీరాజ్ డిఈ లక్ష్మీనరసింహుడు,ఏఈ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బనగానపల్లి: మండల పరిధిలోని బతులురుపాడు ,యనకాల

గ్రామాల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పలు అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది. బత్తులురుపాడు గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ , యనకల గ్రామంలో 43 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయం 23 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ బి కే, బస్సు షెల్టర్ ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాటసాని ఓబుల్ రెడ్డి, కాటసాని తిరుపాల్రెడ్డి రెడ్డి, కాటసాని ప్రసాద్ రెడ్డి, అత్తర్ జాహిద్ హుస్సేన్, కోడూరు రామచంద్రారెడ్డి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో డ్రగ్, గంజాయి మాఫియా రాజ్యమేలుతోంది

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి మాఫియా

రాజ్యమేలుతోందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ అని, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, మహిళలకు భద్రత ఉన్న రాష్ట్రమని, పరిశ్రమలు ఉన్న రాష్ట్రమని అందరూ అనుకునేవారని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే గంజాయి, డ్రగ్స్ కు నిలయమని చెప్పుకుంటున్నారన్నారు. ఈ విధంగా పేరు రావడానికి అధికారంలో ఉన్న వైకాపాయే కారణమని ఆమె ఆరోపించారు. పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని కూడా అపవిత్రం చేశారన్నారు. కాంట్రాక్టు కింద పని చేసే టిటిడి ఉద్యోగులు గంజాయి సరఫరా చేస్తున్నారని ఇది సిగ్గుతో తలవంచుకోవాల్సిన పని అని ఆమె విమర్శించారు. వైకాపా నాయకుల కనుసనల్లోనే గంజాయి డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతోందన్నారు. త్వరలోనే ప్రజలు వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు రానున్నాయన్నారు.

విశాలాంధ్ర - బనగానపల్లి: తిరుమల పవిత్రత కాపాడే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తిరుమల చైర్మన్ సుబ్బారెడ్డి విఫలమయ్యారని మిట్టపల్లి గ్రామ సర్పంచ్ తులసి రెడ్డి విమర్శించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యత తీసుకున్న తర్వాత తిరుమల పవిత్రతకు పలు రకాల భంగం వాటిల్లడం జరిగిందని ఆరోపించారు. ఇటీవల తిరుమలలో గంజాయి పట్టుబడిన విషయం హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని పేర్కొన్నారు.

మోదీ ప్రభుత్వానికి రాహుల్ గాంధీ అంటే భయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి రాహుల్ గాంధీ అంటే భయం పట్టుకున్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ ఆదేశాలతో మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై పార్లమెంట్లో అనర్హత వేటుకు మరియు రెండేళ్ల జైలు శిక్ష కు అక్రమంగా, అన్యాయంగా కార్యక్రమానికి పాల్పడిన బిజెపి చర్యలకు నిరసన తెలిపారు. స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణను చూసి బిజెపికి వణుకు పుట్టుకున్నదన్నారు. ఆదాని అక్రమాలను ప్రశ్నించినందుకు రాజకీయ కుట్రతో, కక్షతో లోక్ సభ సభ్యత్వం పై అనర్హత వేటు వేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం

చెప్పడానికి కేంద్ర,రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బరగోడ్ల హుస్సేన్ బాష, నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త గంధం మల్లేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ శంసుల్ హక్, రుద్రవరం, చాగలమర్రి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు, పాపాజి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంజీవ కుమార్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - మిడుతూరు : మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి మహారాణులుగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్ర మైన మిడుతూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయము ఆవరణంలో 3వ విడత వైయస్సా ర్ ఆసరా నిధుల విడుదల కార్యక్రమానికి హాజరై, మెగా చెక్ పంపిణీ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ శుకూర్ , రాష్ట్ర రైతు సంఘం నాయకులు వంగాల సిద్ధారెడ్డి ,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల మ్మ , మండల తహసిల్దార్ సిరాజుద్దీన్ , మండల అభివృద్ధి అధికారి జి .నాగ శేషాచల రెడ్డి , డి ఆర్ డి ఏ ప్రాంతీయ కన్వీనర్ దేగలయ్య, పరిపాలన విస్తరణ అధికారి షర్ఫుద్దీన్, మండల ఏపీవో సుబ్బయ్య , వైసిపి నాయకులు మదర్ సాహెబ్, తిమ్మారెడ్డి, ఇనాయతుల్లా, వెంకటేశ్వర్లు,నాగన్న, పుల్లయ్య, శేఖర్ రెడ్డి, జాన్ ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు మండలంలోని పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్రంలోని ప్రతి ఆడపడుచు కళ్ళల్లో ఆనందమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని బనగానపల్లి శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా సంబరాలు మూడో విడత కార్యక్రమానికి శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి, అవుకు మండల అధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు మండలం జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ చల్లా విజయ భాస్కర్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, మోట్ల రామిరెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.ఎంపీడీవో అజాం ఖాన్, ఏటీఎం విజయ గోపాల్, వైసీపీ యువ నాయకులు చల్లా సాయి చరణ్ రెడ్డి, చల్లా సాయి చైతన్య రెడ్డి, కర్నూలు జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, కాశీపురం అయ్యప్ప రెడ్డి,ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముక్కమల్ల పుల్లారెడ్డి, చెర్లోపల్లి చిన్న కంబగిరి స్వామి, వెలుగు సీసీలు, గ్రామైక్య సంఘం నాయకురాలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని హాజీ నగర్ లో మంగళవారం వైయస్సార్ ఆసరా సంబరాలు మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మేనేజర్ బేబీ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా మూడో విడత కింద హాజీ నగర్ కు సంబంధించి12,13,14,16,17,27 వార్డులలోని 133 పొదుపు సంఘాలకు 8522017 రూపాయలు వారి పొదుపు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అనంతరం పొదుపు మహిళలతో కలిసి వైయస్సార్ ఆసరా మూడో విడత కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా ఏపిఎం శాంతకుమారి, పట్టణ సమైక్య ప్రెసిడెంట్ ప్రమీల, ఓబీలు, ఆర్పీలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : వైఎస్ఆర్ ప్రభుత్వం ద్వారా మహిళలకు పార్టీ పదవులలో గాని రాజ్యాంగ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత మన జగన్మోహన్ రెడ్డిది అని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డు నందు మూడో విడత ఆసరా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. మండలంకు సంబంధించి 909పొదుపు సంఘాలకు రూ.4,54,00,000 సంబంధించి భారీ చెక్కును మహిళలందరికీ ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లకాలవ తిరుపాలమ్మ, స్టేట్ డైరెక్టర్ అంజాద్ అలీ, జడ్పిటిసి సభ్యులు శివశంకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా మురాఫ్, సీనియర్ నాయకులు రషీద్, మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు సుల్తాన్, విజయ్ చౌదరి, సింగల్ చైర్మన్ సింగల్ విండో చైర్మన్ సురేష్, ఎంపీపీ తిరుపాలమ్మ, విజయ్ చౌదరి, సుల్తాన్, షఫీ ఉల్లా, కరీముల్లా, విజయ్ కుమార్, పార్వతి, వరాల మాలిక్, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, అధికారులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : వైయస్సార్ ఆసరా పథకం ద్వారా 3వ ఏడాది 3వ విడత సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్క చెల్లెమ్మలకు నాడు ఇచ్చిన మాట ప్రకారం వరుసగా క్రమం తప్పకుండా రుణమాఫీ చేపడుతున్నారు. ఈ మేరకు మంగళవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడవ విడత వైయస్సార్ ఆసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నంద్యాల పట్టణ, రూరల్ పరిధిలోని అక్క చెల్లెమ్మలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 23 కోట్ల 73 లక్షల 80 వేల 319 రూపాయల మెగా చెక్కులను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాష, మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, చైర్మన్ మాబునిసా, జెడ్పటిసి గోకుల్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్చునర్ సిటీ లగ్జరీ విల్లాస్ ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మండలంలోని కరివేన గ్రామ పరిధిలోని ఫార్చునర్ సిటీ లగ్జరీ విల్లాస్‌ను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. తదనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని వేద పండితులు ఆశీర్వాదం పొందడం జరిగింది. తర్వాత వెంచర్ కి సంబంధించిన బ్రోచర్ను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మన ఆత్మకూరు నందు ఇలాంటి అన్ని వసతులతో కూడిన వెంచర్స్ రావాలని తెలియజేశారు. వెంచర్ నిర్వాహకులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని ఘనంగా సన్మానించారు.శ్రీశైలం నియోజకవర్గం సమన్వయ కర్త శిల్ప

భువనేశ్వర్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ అంజాద్ అలీ, జడ్పిటిసి సభ్యులు శివశంకర్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా మురాఫ్, సీనియర్ నాయకులు రషీద్, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు సుల్తాన్, విజయ్ చౌదరి, సింగల్ విండో చైర్మన్ సురేష్,ఎంపీపీ తిరుపాలమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల నియోజకవర్గంలోని ఆయా

గ్రామాల ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే కుల మత పార్టీలకతీతంగా నాతో నేరుగా సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలంలోని పాండురంగాపురం గ్రామంలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా తండ్రి శిల్పా మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు కూడా ప్రభుత్వం నుంచి వచ్చిన నిధిలే కాకుండా నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అలాగే వారి అభివృద్ధి కోసం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి సొంత నిధులైన ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గ్రామ సర్పంచు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ త్రీవీలర్ సైకిళ్ళ పంపిణీ

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య

ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ త్రీవీలర్స్ సైకిల్స్ ను మంగళవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. మండలంలోని రంగాపురం, కొమ్మూరు కొట్టాల,గోరుమాను కొండ గ్రామాలకు చెందిన నలుగురు వికలాంగులకు లక్ష రూపాయలు విలువ చేసే 4సైకిల్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్,పట్టణ కార్యదర్శి షేక్షా వలి లు మాట్లాడుతూ మండల కన్వీనర్ టీడీపీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తూ,సొంత ఖర్చులతో పేద వారికి సహాయ, సహకారాలు అందించడం హర్షించదగ్గ విషయమని, ఇదే స్ఫూర్తితో మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించి,పేద ప్రజలకుఅండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సాధికార కన్వీనర్ టైలర్ రాముడు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు భీమా రెడ్డి,రాష్ట్ర క్రిస్టియన్ కార్యదర్శి మేకల నాగరాజు,కౌన్సిలర్స్ అంజి, రామూర్తి,మధు,నాయకులు జకీరుల్లాబెగ్,లోడ్డ శేఖర్,సెటిల్ మెంట్ సత్తి,లోడ్డ శేఖర్, రామనాథ్,అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకురాలి మృతికి సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని డి వనిపెంట గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మంచా బయ్యన్న సతీమణి ఆదిలక్ష్మమ్మ(58) మృతి పార్టీకి తీరని లోటని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు.మంగళవారం ఆదిలక్ష్మి గుండె పోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆమె మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఎంపిటీసి పత్తి నారాయణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి,నీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్,వైసిపి నాయకులు వెంకటరమణ,వీరయ్య, సుబ్బయ్య,రహమాన్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని జీనపల్లె, గాంధీ నగరం, యర్రగుంట్ల, బోయల కుంట్ల, మహదేవ పురం, తదితర గ్రామాలలో ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే గంగుల భిజెంద్ర రెడ్డి, మంగళవారం అభివృద్ధి పనులను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే కు ఆయా గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, సచివాలయాలు, తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ దగడ మహేశ్వరి, జింకల నాగన్న, పెద్ది రమణయ్య సుభాన్ వలి, ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం, వైసిపి నేతలు ఇందూరీ ప్రతాప్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి నరసింహారెడ్డి మందాల శివారెడ్డి బసాపురం ఇంతియాజ్, రాజరెడ్డి, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెస్టారెంట్ పునరుద్ధరీకరణకు చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణ సమీపంలోని చిన్న చెరువుకట్టపై వున్న పర్యాటక రెస్టారెంట్ పునరుద్ధరీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ జిల్లా పర్యాటక అధికారిని ఆదేశించారు. మంగళవారం చిన్న చెరువు ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రజలు సాయంత్రం వేళల్లో ఆహ్లాద వాతావరణంలో గడిపేందుకు చిన్న చెరువుకట్టపై రెస్టారెంట్ పునరుద్ధరించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రెస్టారెంట్ పరిధి ఇరువైపులా మొక్కలు పెంచడంతోపాటు ఖాళీ ప్రదేశంలో కూడా మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

కారు,బైక్ ఢీ - ఇద్దరు మృతి

విశాలాంధ్ర -గడివేముల : మండల పరిధిలోని గడిగరేవుల,తిరుపాడు గ్రామాల మధ్య కారు,టీవీఎస్ ఎక్సెల్ బండి ఢీకొని ఇద్దరు మృతి చెందారు. మృతులిద్దరూ నంద్యాల చెందినవారు. మృతుల్లో ఒకరు ఇలియాస్ బేకరీ షాప్ నిర్వాహకుడని,మృతి చెందిన రెండో వ్యక్తి నరసింహులు 40 సంవత్సరాలు హమాలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు. బొగ్గు లైన్లో నివాసం ఉంటూన్నాడు.. మృతుడు నరసింహులుకు భార్య నలుగురు కూతురులు కలరు. మృతుడు షేక్ ఇలియాస్ 65 సంవత్సరాలు మంగళవారం నాడు నంద్యాల నుండి నందికొట్కూరుకు కారులో కుమారునితో బయలుదేరగా తిరుపాడు గ్రామం మలుపు వద్ద ప్రమాదం జరిగింది. మృతుడు ఇలియాస్ కు ఇద్దరు భార్యలు మొదటి భార్యకు ముగ్గురు కుమారులు. ఒక కుమార్తె. రెండవ భార్యకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె. మృతుడు గతంలో నందికొట్కూర్ లో మిడుతురు వెళ్లే టర్నింగ్ వద్ద బెంగళూరు బేకరితో బేకరి షాప్ నిర్వహించేవాడు. రోడ్డు వెడల్పులో రూమ్ కట్ చేయడంతో నంద్యాలలో సాయిబాబాపేటలో బెంగళూరు బేకరీ షాప్ నిర్వహించేవారు. సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది వెళ్లి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కొరకు నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

జగన్నాథ గట్టుపై మట్టి మాఫియా కన్ను

- జెసిబిలతో మట్టిని తోడేస్తున్న మాఫియా
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగన్నాథ గట్టుపై మట్టి మాఫియా కన్ను పడింది. దీంతో జెసిబిలు పెట్టి టిప్పర్లతో పెద్ద ఎత్తున మట్టిని తోడేస్తున్నారు. జర్నలిస్టులకు 2009లో రాష్ట్ర ప్రభుత్వం దిన్నెదేవరపాడు పంచాయతీలో సర్వే నెంబర్ 478లో రాష్ట్ర ప్రభుత్వం 15ఎకరాల స్థలాన్ని హౌసింగ్ సొసైటీ పేరు మీద జర్నలిస్టుల కేటాయించింది. అయితే ఈ స్థలంపై కొద్దిమంది మాఫీయా కన్ను పడడంతో స్థలాన్ని నివాస యుగం లేకుండా ఏసీబీతో మట్టితోడి 30అడుగుల మేర గుంతలు తీశారు. విషయం ఆలస్యంగా తెలుసుకున్న జర్నలిస్టులు జగన్నాథ గట్టు వెళ్లి తమ స్థలాన్ని పరిశీలించారు. మట్టి మాఫియా స్థలాల హద్దులు అన్ని చెరిపి వేశారు. దీంతో జర్నలిస్టులు అక్కడనే తమ నిరసనను వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మట్టి మాఫియా మీద చర్యలు తీసుకొని తమ స్థలాన్ని కాపాడాలని జర్నలిస్టులు ఉద్యమాన్ని సిద్ధమవుతున్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు పిలుపునిచ్చారు. జర్నలిస్ట్ స్థలాన్ని పరిశీలించిన వారిలో జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు సాయికుమార్‌నాయుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షులు సుబ్బయ్య, గౌరవ సలహాదారు కృష్ణారెడ్డి, ఐజేయూ నాయకులు కొండప్ప, నాగరాజు ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ.నాగరాజు కె. శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు శివ, వీడియో జర్నలిస్టుల నాయకులు స్నేహల్, శేషు, వీరేష్ పుల్లారెడ్డి, మౌలాలి, మోహన్‌తో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో సెంట్రల్ మిడియన్ల కూల్చివేత

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : నగర మేయర్ బి వై రామయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డు నాలుగవ తరగతి ఉద్యోగుల కాలనీలో అభివృద్ధి పేరుతో సెంట్రల్ మిడియన్ల కూల్చివేతపై నగర ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వంలో నాలుగవ తరగతి ఉద్యోగుల కాలనీ, అరుంధతి నగర్‌లో రూ. ఒక కోటి 20లక్షలతో సిసి రోడ్లు, సెంట్రల్ మీడియన్ల నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ పాలసీ లు మార్చినట్లు అభివృద్ధిలో భాగంగా ఉన్న సెంట్రల్ మీడియన్ల ను కూల్చడం ఎంతవరకు సబబని ప్రజల ప్రశ్నిస్తున్నారు. కర్నూల్ నగర పాలక సంస్థకు నూతన కార్యవర్గం ఏర్పాటు తర్వాత జరిగిన ప్రతి సర్వసభ్య సమావేశంలోనూ సొంత పార్టీ కార్పొరేటర్లే తమ వార్డుల అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదంటూ బహిరంగంగా విమర్శలు చేయడం విధితమే. ప్రతిపక్ష పార్టీ టిడిపి కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల అభివృద్ధికి నిధుల కేటాయింపు పై ఇక్కడ ప్రత్యేకించి ప్రస్తుతించాల్సినా అవసరం లేదు. నగరపాలక సంస్థ పరిధిలో 52వార్డులు ఉన్నాయి. నగర శివార్లలో కాలనీలు శరవేగంగా విస్తరిస్తు న్నాయి. వర్షాకాలంలో ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. నగర శివారు కాలనీలో గ్రావెల్ రోడ్లు వేసి కొంతవరకు ప్రజల సమస్యలు తీర్చాల్సిన పాలకవర్గం అభివృద్ధి పేరుతో లక్షలు ఖర్చు చేసి నిర్మించిన సెంట్రల్ మీడియన్లను కూల్చివేయడం పట్ల ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మౌలిక వసతులు లేని చోట రోడ్లు, డ్రైన్స్ నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పోలవరం ప్రాజెక్టును కాపాడుకుందాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు పనులను తక్షణమే పూర్తి చేసి ప్రాజెక్టు యొక్క ఎత్తును యధావిధిగా కొనసాగిం చాలని సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కె.రామాంజనే యులు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్రసమితి పిలుపు మేరకు చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరుకు న్నాయి. సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నిరసన దీక్షల నుద్దేశించి రామాంజనేయులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం 41.15 మీటర్ల ఎత్తు వరకే అంటూ కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌సింగ్ పటేల్ పార్లమెంట్ లో చేసిన ప్రకటనను ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ ఖండించాల న్నారు. 45.72మీటర్ల నుండి 41.15మీటర్ల ఎత్తును తగ్గించాలనడంతో జాతీయ ప్రాజెక్టు హెూదా కూడా పోయి మినీ ప్రాజెక్టుగా మారుతుందన్నారు.ప్రాజెక్టు నీటివిలువ 196.60 టీఎంసీల నుండి 92 టీఎంసీలకే పరిమితం కానుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగు తాయి 7.20లక్షల ఎకరాలకు సాగునీరు అందు తుందని, 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. రాయలసీమ ప్రాజెక్టు లైన గాలేరు నగరి హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులను కొంత మంది ద్వారా 534గ్రామాలకు తాగు నీరు ఇవ్వడానికి అవ కాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా పోలవరం ప్రాజెక్టును ఎత్తును తగ్గించాల నే కేంద్ర ప్రభుత్వ పుట్టాను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని వేదావతి గుండ్రేవుల గురు రాఘవేంద్ర ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని, జిల్లా రైతాంగ సమస్యలను ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారం లోకి వచ్చాక మాట మార్చడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. అందరినీవా కాలువ ద్వారా జిల్లాలోని 106 చెరువులను నింపి సాగు తాగునీటి సమస్యలను పరిష్కరించి కర్నూలు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కర్నూలు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని లేని పక్షంలో ఉద్య మాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ దీక్షలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామ కృష్ణారెడ్డి,సహాయ కార్యదర్శి సి.మహేష్, ఏఐటీయూసీ, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ.శ్రీరాములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, నగర అధ్యక్ష, కార్య దర్శులు వెంకటేష్, మునిస్వామి, ఏపీ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎస్.గిడ్డమ్మ, నగర కార్యదర్శి వరలక్ష్మి, నగర నాయకురాలుశశికళ, చంద్రకళ, విజయ,శైలజఅమినాబి, ఇమాంబి,రేణుక, సీపీఐ నగర్ నాయకులు రాము,ఇర్మియ, ఈశ్వర్,మౌలాలి,సీపీఐ నాయకులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : గ్రామాల పరిశుభ్రతే జగనన్న స్వచ్ఛ సంకల్ప లక్ష్యమని, దీనిలో భాగంగా గ్రామాలలో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన సంపద సృష్టి కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని డీపీఓ నాగరాజ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో సంపద సృష్టి కేంద్రాల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వీపీఏలకు నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి శిక్షణా తరగతులను డీపీఓ నాగరాజు నాయుడు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీలలోని వ్యర్థ పదార్థాలను సంపద సృష్టి కేంద్రాలకు తరలి సారవంతమైన ఎరువుగా తయారు చేయాలని సూచించారు. ఆదోని డివిజన్‌లో 10 మండలాలలో రోజు రెండు మండలాల సిబ్బందికి శిక్షణకు హాజరవుతారని తెలిపారు. అక్కడే సాగు చేసిన కూరగాయలు, పండ్ల తోటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంపద సృష్టి కేంద్రం ద్వారా తయారైన సేంద్రీయ ఎరువులతోనే కూరగాయలు, తోటలను పెంచి అధిక దిగుబడి సాధించవచ్చునని సూచించారు. ఎంపీడీఓ వెంకట రమణప్ప, హొళగుంద ఈఓఆర్డీ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి, వైసీపీ నేత దేవదానం పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర - ఆదోని : దేశంలో క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని క్రైస్తవ సంఘాల సేవకులు, పాస్టర్లు కోరారు. మంగళవారం ఎస్ కే డి కాలనీ సీయోను ప్రార్థన మందిరం దైవ సేవకుడు ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదోని డివిజన్లోని క్రైస్తవ ఐక్య సంఘాల భారీ శాంతిరాలిని చేపట్టారు. కంట్రోల్ రూమ్ సర్కిల్ వద్ద మున్సిపల్ మెయిన్ రోడ్డు మీదుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వరకు చేపట్టారు. దైవ సేవకుడు ప్రకాష్ కుమార్ పాస్టర్లు డాక్టర్ విజయ్ ఎమ్మెస్ రావు కల్వరికొండ ఆనంద్ రాజు జాషువా విక్లిఫ్ పిలిప్ ఆల్బర్ట్ మాట్లాడుతూ క్రైస్తవ్యం మతం కాదు మార్గము అని పేర్కొన్నారు. కొందరు అనవసరంగా క్రైస్తవులపై దాడులకు పాల్పడడం అన్యాయం. క్రైస్తవులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దేశాధినేతలు, రాష్ట్ర అధినేతలు ,అధికారులు, అధిపతులు, దేశంలోని అందరి క్షేమం కోసం ప్రభుత్వాల కోసం ప్రార్థన చేస్తున్నామని అన్నారు. అక్కడినుంచి కొంతమంది పాస్టర్లు సబ్ కలెక్టర్ అభిషేకం కలిసి వినతి పత్రం అందజేశారు. పాస్టర్లు ఆల్బర్ట్, తిమోతి, విజయ్ ఆనంద్ రాజు రవికుమార్ జేమ్స్, అంతోని వి ఆశీర్వాదం జయరాజుదేవదానం,శేషం దేవదాసు,థామస్,జయపల్,రాజేష్, నిలాంబరం,మధు,రమేష్, మనోహర్ సామెల్ రమేష్ నతానియేలు పాల్గొన్నారు.

భూ రీ సర్వే పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - హొళగుంద : ఆదోని డివిజన్లో జరుగుతున్న వైయస్సార్ జగనన్న శాశ్వత భూహకు భూ రక్ష రీ సర్వే పనులు అధికారులు వేగవంతం చేయాలని డివిజన్ ఇన్స్పెక్టర్ వేణు సూర్య కోరారు. హొళగుంద తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ డివిజన్లో 59 గ్రామాల్లో భూ రీ సర్వే పనులు 100% పూర్తిచేసి రైతులకు భూ పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. డివిజన్లో 228 గ్రామాల్లో భూ రీసర్వే పనులు జరుగుతున్నాయని భూ సర్వేలో వీఆర్వోలు వీఆర్ఏలు గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు అని అన్నారు.రీసర్వే వల్ల భూ వివాదాలకు తావు లేకుండా పోతుందని అందుకు ప్రజలు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డిఐ. వేణు, సూర్య వెంట మండల సర్వేయర్ శ్రీనివాసులు గ్రామ సర్వేయర్లు శ్రీనివాసులు నాగరాజు పాల్గొన్నారు.

ఇంకెనాళ్ళు ఇలా...?

ఆర్థిక కష్టాల భారంతో కొట్టుమిటాడుతున్న ద్వితీయ శ్రేణి నాయకత్వం

విశాలాంధ్ర-దేవనకొండ : ఎన్నో కలలు సాకారం అయ్యాయి.సగటు వైసిపి కార్యకర్త ఊహించిన్నట్లుగానే రాష్ట్రంలో వైసిపి పాలన ఆవిష్కరించింది. తమ నాయకుడు విధానాలతో తమకు తామ పార్టీకి ఎంతో పేరు ప్రతిష్టలు వస్తాయి. అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని మండల స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నేతలు ఆశ పడ్డారు.ప్రతి ఎన్నికలలో ప్రతిష్టత్మాకంగా తీసుకొని గెలుపే లక్ష్యంగా ఖర్చులకు వెనుకాడకుండా ఎంతో కొంత తమవంతుగా చేతి చమురు వదిలించుకొని భావురుమంటున్నారు.గతంలో ఏమె కానీ ప్రస్తుత పరిస్థితులు ,రాబోయే పరిస్థితులను తలచుకుంటు ద్వితీయ శ్రేణి నాయకత్వం లోలోన మధనపడటం జరుగుతుంది. ఎన్నికల తరుణం ఏడాది కుడా ఉండి ఉండకపోవడంతో తాము చేసుకున్న అప్పులకు తిప్పలు తప్పడం లేదు మరో 'సారి' అంటే తాము ఆర్థిక ఇబ్బందులలోకి ఎరికొరి వెళ్ళలేమంటూ కొందరు బహిరంగంగా వాపోతున్నారు.తమకడుపు చించుకుంటే తమ కాళ్లపైనే పడిందన్నట్లు జిల్లా,నియోజకవర్గ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాలన్న వారు ముందే తమ ఇబ్బందులు కిందిస్థాయి నాయకులకు తెలుపుకుంటున్నారు. గ్రామాలలోనేమో ప్రతిష్టత్మకంగా వుండాలంటే బరువు మెయాల్సిందేనని ,నియోజకవర్గ అదిష్టానం మాత్రం తమకే ఇబ్బందులు ఉన్నాయని , బరువు,బాద్యతలు మీవే అన్నట్లుగా వ్యవహరించడంతో అధికారంలో ఉండికుడా గ్రామ,మండల స్థాయి నాయకత్వాలు అంతర్మథనంలో కురుకుపోయాయి. కొందరెమో వివిధ స్థాయిలలో తమ పనులు చక్కపెట్టుకుంటుండగా ,చాలా వరకు మాత్రం అధికార పార్టీని నమ్ముకొని ఇంకెనాళ్ళు ఆర్థిక ఇబ్బందులని మండల,గ్రామస్థాయి నాయకులు వాపోతున్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఆస్పరి : మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి జయరాం, సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణంలో పొదుపు మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జయరాం మాట్లాడుతూ మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అక్క చెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి గాను ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 2,25,33,763 లక్షల కోట్ల నగదు జమ చేసిందన్నారు. ఆలూరు నియోజకవర్గం 6 మండలాల్లో 2,708 స్వయం సహాయక పొదుపు సంఘాలకు దాదాపుగా రూ. 13 కోట్ల మేర అక్క చెల్లెమ్మల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. మండలంలో 384 మహిళా గ్రూపులలో ఉన్న 3,946 మంది సభ్యులకు మూడవ విడత కోటి 58 లక్షల 64 వేల రూపాయలు ఆసరా పథకం ద్వారా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. డిఆర్‌డిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, తాసిల్దార్ కుమారస్వామి, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్పిటిసి దొరబాబు, ఎంపీపీ సుంకర ఉమా దేవి, వైస్ ఎంపీపీ లింగమ్మ, సర్పంచ్ మూలింటి రాధమ్మ, సింగిల్ విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్, మండల సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ తంగరదోన మహాలక్ష్మి, వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, మాజీ కన్వీనర్ రామాంజ నేయులు, పీఎం ఏపిఎం రాఘవేంద్ర, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు,మండల నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కృష్ణగిరి : మంగళవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో పొదుపు మహిళలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మండలంలో ఉన్న 414 పొదుపు గ్రూపులకు 4009 మంది మహిళలకు ఒక కోటి 87లక్షల 86వేల రూపాయలను మూడో విడతగా మంజూరు చేసిందన్నారు. మండల అధ్యక్షులు వెంకటరామ్ రెడ్డి, తాసిల్దార్ పురుషోత్తం, జడ్పిటిసి కెఈ సుభాషిని, మార్కెట్ వైస్ చైర్మన్ మాధవరావు,ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి వెలుగు ఏపీఎం దాసన్న, మహిళా సమైక్య అధ్యక్షురాలు సరోజమ్మ పొదుపు గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే చెల్లిందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఉప్పర కల్యాణ మండపంలో లబ్ధిదారులకు ఆసరా పథకం ద్వారా 784 గ్రూపులకు 7882 మందికి 3వ విడతలో4,16, 83,000/- చెక్‌లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో మహిళలు గర్వంగా బ్రతకగలుగుతున్నారన్నారు. మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి, భీంరెడ్డి, ఎంపీపీ కేశన్న, వైస్ ఎంపీపీ పోలయ్య, కన్వీనర్ బంగి శ్రీరామ్, ఎంపీడీవో బంగారమ్మ, వై.యస్.ఆర్. క్రాంతి పంతం ఏరియా కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కల్లూరు మండలం పెద్దకొట్టాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన విజేతలకు ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు ప్రదానం చేసిన టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి మొదటి బహుమతిగా పెద్దకొట్టల దుబ్బన్న జట్టు 30,000ల రూపాయలు నగదు,మేమంటోని కైవసం చేసుకున్నారు, రెండో బహుమతిగా కర్నూలు బిల్డింగ్‌ల జట్టుకు 20,000ల రూపాయలు నగదు, మేమంటోలు ప్రదానం చేసిన గౌరు వెంకట రెడ్డి,ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద కొట్టల రంగరెడ్డి,పాండు నాయుడు క్రికెట్ టోర్నమెంట్ అర్గనైజర్లు గోపాల్,శేఖర్,మాదేష్,క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : నేడు తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెల్దుర్తిలోని తెలుగుదేశం కార్యాలయంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు టి.బలరాం గౌడ్ అన్నారు.

ప్రభుత్వ శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - కోసిగి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ల లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన కర్నూల్ నగరంలోని టీజీవి లలిత కళాపరిషత్ నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని,ఏఐవైఎఫ్ తాలూకా ప్రధాన కార్యదర్శి మంగళవారం ఎం. రాజు యువతకు పిలుపుని చ్చారు.వారు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు కూడా ఊడగొట్టి ఇంటికి పంపించారని మండిపడ్డారు.ఈనెల 31వ తేదీన శుక్రవారం సి.క్యాంప్‌లోని టీజీవి లలిత కళాపరిషత్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తిరుమలై రామన్, మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, లెనిన్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సిద్దికి, సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య పాల్గొంటారు. ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఒంటిపూట బడులపై రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు త్వరగా నిర్ణయం తీసుకుని చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో లిజిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఏడి శ్యామ్యూల్ పాల్‌లి గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యాసంవత్సరం మార్చి 15నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వ హిస్తున్నారు. అయితే ఈ సంవత్సరం మార్చి పూర్తి అవుతున్నా కూడా ఒంటిపూట బడులపై ఇంతవరకు నిర్ణయం తీసుకోకపోవడం చాలా దారుణమని రోజు రోజుకు ఎండ తీవ్రత ఎక్కువగా అవుతుందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని,కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులు ఎండలోనే తిని అలాగే కుప్పకూలి పోతున్నారని, చాలా పాఠశాలల్లో ఓఆర్ఎస్ ద్రావణాన్ని కూడా ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు చెప్పటలేదని, ఎండాకాలం కావడంతో చాలా పాఠశాలల్లో తాగునీరు కూడా సరిగా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలకు పంపాలంటే ఎండలకు భయంతో పంపడం లేదని, కావున రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు,మంత్రి త్వరగా ఒంటిపూట బడులు నిర్వహిస్తే బాగుంటుందని లేకపోతే విద్యార్థులకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే విద్యాశాఖనే బాధ్యత వహించాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నారని, అదేబాటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు రావాలని కోరారు.రోజు రోజుకు పెరుగు తున్న ఎండ వేడిని, విద్యా ర్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒంటిపూట బడుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు.ఈ వినతిపత్రం అందచేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామి,విజయ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు బనాయించడం తగదు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పై బిజెపి మోడీ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి పార్లమెంటు సభ్యత్వాన్నికి రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్ర చేసిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు యువత తగిన బుద్ధి చెప్తారని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అన్నారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డును నాణ్యతతో వేయండి

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : మండల పరిధిలోని పత్తికొండ టు గుంటకల్ బైపాస్ రోడ్డును మరమ్మత్తులు ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం బురుజుల నుంచి మద్దికేర వరకు వేస్తున్న మరమ్మతులు పనులు నత్త నడకన జరుగుతున్నాయనిఇప్పుడు వరకు వేసిన మరమ్మత్తులు చాలా నాశనగంగా ఉన్నాయని సిఐటియు మద్దికేర మండల కార్యదర్శి రాముడు అన్నారు. వెంటనే సంబంధించిన అధికారులు స్పందించి రోడ్డు వేయాలని, బురుజుల గ్రామంలో (జల్ జీవన్ మిషన్) కింద వచ్చిన ఉచిత కొళాయిలను వేయడంలో చాలా ఆలస్యం చేస్తున్నారన్నారు. లేని పక్షంలో సీఐటీయూ వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందాల కార్యక్ర మాలు చేపడతామని తెలియజేయడం జరిగింది.సిఐటియూ మద్దికెర మండల కార్యదర్శిరాముడు,ఎడవలిరాముడు, స్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షులు కడవల రవికుమార్, ఎస్ఎఫ్ఐ మద్దికేర మండల అధ్యక్షుడు వంశీ పాల్గొన్నారు.

పదవ తరగతి విధుల నుండి మినహాయింపునివ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : ఏప్రిల్ 3తేది నుండి ప్రారంభ మయ్యే పదవ తరగతి పరీక్షల అన్ని రకాల విధులు నుండి దీర్ఘకాలికంగా అంగవైకల్యం, ఊపిరితిత్తుల దయాలసిస్, క్యాన్సర్,గుండె జబ్బులతో బాధపడుతున్నటు వంటి ఉపాధ్యాయులకు, గర్భం, చంటి పిల్లలు కలిగినటువంటి మహిళా ఉపాధ్యాయులకు మిన హాయింపు ఇవ్వవలెనని ఎస్.టీ.యు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి,సీనియర్ నాయకులు శేఖర్, గోవిందు,ప్రసాద్, శివ నాగిరెడ్డి, తదితరులు కలసి పరీక్షల విభాగం కార్యాలయంలో అసిస్టెంట్ కమీషనర్ పరీక్షల విభాగం జి.చంద్ర భూషణ్ ని కలసి ప్రాతినిధ్యం చేశారు. కమీష్నర్ గారు సానుకూలంగా స్పందిస్తూ, అటువంటి వారు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకుని రావాలన్నారు.

ఎన్ఎంఎంఎస్‌లో మెరిసిన ఆణిముత్యాలు

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : మద్దికేర మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల నుండి ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభా స్కాలర్షిప్ కొరకు నిర్వహించిన పరీక్షలలో మండల కేంద్రంలోని విద్యార్థినిలు ఎంపిక కావడం వీరిలో సాయి ట్యూటేరియల్ నుండి ప్రతిన 98మంజుల 93 రెహనాబేగం 92ద్రాక్షాయన్ని 88మార్కులతో ఉత్తీర్ణత సాధించగా టూటర్ వీరేష్ వీరిని అభినందించడం జరిగింది.ఆదర్శ పాఠశాలలో ఆంజనేయులు, శ్రీనివాసులు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ సవిత తెలిపారు. కాంపిటేటివ్ ఎగ్జాములో ఉత్తీర్ణత సాధించడం తో వీరి యొక్క తల్లిదండ్రులు గురువులకు ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది.

ప్రతిభా కనబరిచిన విద్యార్థులు

విశాలాంధ్ర - హొళ గుంద : జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదివే విద్యార్థులు నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్ పరీక్షలు ప్రతిభ కనబరిచారని హెడ్మాస్టర్ ఎన్ మల్లికార్జున గౌడ్ మంగళవారం తెలిపారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విద్యార్థులు సందేశ్ అనుష్క అక్షిత పూజ ప్రవళిక గౌతమ్ రాజ్ ఉత్తీర్ణులయ్యారని అన్నారు. ఎన్ఎంఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు హెడ్మాస్టర్ మల్లికార్జున గౌడ, ఉపాధ్యాయులు దేవప్రకాష్, సురేంద్రగౌడ, రాజా నాయక్,ఫర్షద్ బేగం అభినందించారు.

తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని పొందవచ్చు

విశాలాంధ్ర - సి.బెళగల్ : తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిన పొంది అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని ఏడిఏ సాలురెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో వేరుశనగ పంటలో పొలంబడి కార్యక్రమం, క్షేత్ర దినోత్సవమును మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏడీఏ సాలు రెడ్డి, వ్యవసాయ అధికారి ఫణి ముఖ్యఅతిధులుగా హాజరై పొలంబడి కార్యక్రమం గురించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిన పొంది అధిక ఆదాయాన్ని కూడా పొందే విధంగా రైతులను సాధికారత సాధించే విధంగా పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు మంచి దిగుబడి సాధించాలని వారు తెలియజేశారు. వేసవికాలంలో రైతులు పాటించవలసిన వ్యవసాయ పద్ధతుల గురించి వారు తెలియజేశారు. వ్యవసాయ అధికారులతో పాటు గుండ్రేవుల గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి గ్రామ సర్పంచ్ ఇమానీయులు మరియు వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

వర్ష మాపక కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న వర్షమా పక కేంద్రాన్ని మంగళవారం ఉప గణాంకాధికారి భాస్కర్ తనిఖీ చేశారు. వర్షపాతం నమోదు, మాపక కేంద్రం పని తీరును పరిశీ లించి వాటి పనితీరుపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఏఎస్ఓ ఆదినారాయణ, వీఆర్వోలు నాగేంద్ర, హరిరావు, సిబ్బందిగ్గొన్నారు.